21 నుంచి పోలీస్ ఫ్లాగ్ డే

- పోలీసుల అమరవీరుల వారోత్సవాల్లో పెద్దఎత్తున పాల్గొనాలి
- ఎస్పీ శరత్‌చంద్రపవార్

నీలగిరి, అక్టోబర్ 18 : ఈ నెల 21 నుంచి పదిరోజులపాటు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహణ కోసం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసినట్లు పోలీస్ సంబంధిత అంశాలపై పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఒక ప్రకటనలో తెలిపారు. 21నుంచి 31వ వరకు ఉత్సవాలను నిర్వహించనున్నామని, విద్యార్థులు, యువకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఓపెన్ హౌజ్, రక్తదానం, సైకిల్ ర్యాలీ, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్, వ్యాచరచన పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. 21న జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలో అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించనున్నట్లు చెప్పారు. రోజుకో విభాగంలో కార్యక్రమాలు ఉంటాయని, ఈ సందర్భంగా పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో బహుమతి పొందిన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తారని చెప్పారు. వీడియోలను ఐటీ కోర్ విభాగం సోషల్ మీడియా ఫోన్ నంబర్ 8712670426కు లేదా nalgondasp@gmail.comకు ఈ నెల 25లోగా పంపించాలన్నారు.

ఇందిరమ్మ కమిటీలతో పేదలకు న్యాయం జరుగదు :రేగట్టె మల్లికార్జున్ రెడ్డి

నార్కట్‌పల్లి అక్టోబర్ 18 : ఇందిరమ్మ కమిటీలతో పేద ప్రజలకు న్యాయం జరుగదని నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి అన్నారు. నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇందిరమ్మ కమిటీల ఎంపిక కాంగ్రెస్ పార్టీ నాయకుల కనుసన్నల్లోనే జరుగుతుందని, వాటిని కాంగ్రెస్ పార్టీ నాయకుల కమిటీలుగానే అభివర్ణించాలని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాటల్లో నిజాయితీ అంటూరు తప్ప అమలులో ఉండదని ఎద్దేవా చేశారు. ఈ ఇండ్ల ఎంపిక ప్రక్రియ నిష్పక్షపాతంగా జరుగాలంటే మండల స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించి, గ్రామ స్థాయిలో త్రిసభ్య అధికార కమిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాజీ మంత్రిని సబితను కలిసిన పాశం గోపాల్‌రెడ్డి

గుర్రంపోడ్, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో శుక్రవారం గుర్రంపోడు మండలం పాశంవారిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో బీఆర్ఎస్ పరిస్థితిని ఆమె వివరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా ఉంటానని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.

సబితాఇంద్రారెడ్డితో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పాశం గోపాల్‌రెడ్డి

మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి : డీఎస్ఓ

వేములపల్లి, అక్టోబర్ 18 : రైతులు మిల్లుల వద్దకు తీసుకొచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డీఎస్ఓ వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం ఆయన శెట్టిపాలెం గ్రామ శివారులోని మహాతేజ, లక్ష్మీ రైస్ మిల్లుల్లో ధాన్యం కొనుగోళ్లను ఆయన పరిశీలించి మాట్లాడారు. మిల్లర్లు తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసినట్లయితే వాటిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీటీ కోటేశ్వరి, ఎంపీడీఓ శారదాదేవి, మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, మిల్లర్లు బండారు కుశలయ్య పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : మండలంలోని ఉల్సాయిపాలెం, మొల్కచర్ల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తాసీల్దార్ సురేశ్ ప్రారంభించారు. ఏఓ, ఏపీఎం, ఆర్ఐ, సీసీ, రైతులు పాల్గొన్నారు.

నల్లగొండ సిటీ : కనగల్ మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ కేంద్రాలను శుక్రవారం తాసీల్దార్ పద్మ ప్రారంభించారు. ఏఓ అమరేందర్, ఏపీఎం సంకుహరి, ఆర్ఐ యాదగిరి, ఎస్‌సీఆర్‌పీ జానకి, సీసీలు ప్రభాకర్, వసంత, విజయ మందడి రమచంద్రారెడ్డి పాల్గొన్నారు.

త్రిపురారం : రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దని సబ్ రిజిస్ట్రార్ మురళి అన్నారు. త్రిపురారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం త్రిపురారం, రాగడప, బడాయిగడ్డ, బెజ్జికల్ గ్రామాల్లో పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్‌తో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఏవో పార్వతీచౌహాన్, సీఈఓ నర్సయ్య, ఏఈఓ నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ నరసింహ పాల్గొన్నారు.

'మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలి'

వేములపల్లి, అక్టోబర్ 18: ప్రజలు మూఢ నమ్మకాలకు దూరంగా ఉండాలని డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి.సత్యనారాయణెడ్డి అన్నారు. గత కొంతకాలంగా మండలంలోని శెట్టిపాలెం, ఇటిక్యాల గ్రామాల్లో జరిగిన మరణాలపై నెలకొన్న మూఢనమ్మకాలతో గ్రామస్తులు ఒకరోజు గ్రామం ఖాళీ చేసి వెళ్లడం పట్ల ఆయన శుక్రవారం గ్రామాన్ని సందర్శించి మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, శాంతమ్మ, అరుణ, శైలజ, ఝాన్సీ, నాగమ్మ, సత్యనారాయణ, తిరుపతి తదితరులు ఉన్నారు.

పత్తి చేల పరిశీలన

హాలియా, ఆక్టోబర్ 18 : అనుముల మండలం పాలెం, రామడుగు గ్రామాల్లోని పలువురు రైతుల పత్తి చేలను శుక్రవారం త్రిపురారం మండలం కంపసాగర్‌కు చెందిన వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించారు. యూఎస్ 7046 రకానికి చెందిన పత్తి చేను సక్రమంగా పంట దిగుబడి రాలేదన్న ఫిర్యాదులు అందడంతో కంపగర్‌కు చెందిన డాక్టర్ వి. శ్రీధర్, డాక్టర్ రాములమ్మ జక్కల శ్రీనివాస్, పగిళ్ల నగేశ్, కొమ్మనబోయిన శంకర్ పత్తిచేలను పరిశీలించారు. వారి వెంట మండల వ్యవసాయ అధికారి సరిత ఉన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

మునుగోడు, అక్టోబర్18 : మండల కేంద్రంలోని ఎరువులు, పురుగు మందులు, విత్తన దుకాణాలను ఏడీఏ వేణుగోపాల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్స్ దుకాణాలను ఏఓ జి.సరిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో పురుగుమందుల నిల్వలు, బిల్లు పుస్తకాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆమె వెంట ఏఈఓలు ఉన్నారు.

ట్రాన్స్‌కో ఏఈ బదిలీ

కేతేపల్లి, అక్టోబర్ 18 : ఐదేండ్లుగా కేతేపల్లి మండలంలో ట్రాన్స్‌కో ఏఈగా విధులు నిర్వహిస్తున్న గాబ్రియెల్ బదిలీపై హైదరాబాద్‌కు వెళ్లారు. ఈయన స్థానంలో నకిరేకల్ ఎస్ఈగా విధులు నిర్వహిస్తున్న శ్రీకాంత్ శుక్రవారం ఇన్‌చార్జి ఎస్ఈగా అదనపు బాధ్యతలు స్వీకరించారు. మరో వారం రోజుల్లో రెగ్యులర్ ఏఈ బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

డివిజన్ జట్టుకు మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థుల ఎంపిక

గుర్రంపోడ్, అక్టోబర్ 18 : ఎస్‌జీఎఫ్ డివిజన్ జట్టుకు మండలంలోని పిట్టలగూడెంలో గల మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. దేవరకొండలో శుక్రవారం జరిగిన ఎంపికల్లో కళాశాలకు చెందిన మనోహర్, శివ అండర్ 17 విభాగంలో ఎంపికయ్యారు. ఈ నెల 19న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారు.

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలు

- కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎమ్మెల్యేలు బీఎల్ఆర్, వీరేశం

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 18 : రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ పీఏసీఎస్ ఆధ్వర్యంలో అవంతీపురం వ్యసాయ మార్కెట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధాన కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 375 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇప్పటి వరకు 185 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, ఒకటి రెండు రోజుల్లో పూర్తి స్థాయి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. ధాన్యం తూకాల్లో, ఏమైనా ఇబ్బంది ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, దీనికోసం 9963407064 నంబర్‌తో నల్లగొండలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని చెప్పారు. సబ్‌కలెక్టర్ నారాయణ అమిత్, జిల్లా పౌరసరఫారాల అధికారి వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ మరీశ్, రాష్ట్ర రైస్ మిల్లుల సంఘం అధ్యక్షుడు కర్ణాటి రమేశ్, మిర్యాలగూడ అధ్యక్షుడు శ్రీనవాస్, తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓ శేషగిరి శర్మ, పీఏసీఎస్ సీఏ మచ్చ లచ్చయ్య, మార్కెట్ అస్టెంట్ సెక్రెటరీ మధు బాబు, రఘుపతి రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాల : గుండ్రాంపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీరేశం, గుత్తా అమిత్‌రెడ్డి

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే వీరేశం

నార్కట్‌పల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, ఏపీ లింగోటం, నార్కట్‌పల్లిలో శుక్రవారం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, దూదిమెట్ల స్రవంతి, పాశం శ్రీనివాస్ రెడ్డి, ఐతరాజు యాదయ్య పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లిలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశంప్రారంభించారు. రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి, డీసీసీబీ వైస్ చైర్మన్ దయాకర్‌రెడ్డి, తాసీల్దార్ కృష్ణ పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా పనిచేయాలి

- ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, అక్టోబర్ 18 : అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, అలా చేతగాని వారు స్వచ్ఛందంగా బదిలీపై వెళ్లాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుతగా అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతంలో ప్రజాపాలనకు వచ్చిన ధరఖాస్తులపై ఆయన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కేశవాపురం ఎత్తిపోతల పథకం పనులు జాప్యం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం ఉంటే పనిచేయండి.. లేకుంటే వెళ్లిపోండి అని ఘాటుగా హెచ్చరించారు. దామరచర్ల మండలంలో కూడా పైలెట్ ప్రాజెక్టు ఏర్పాటు చేసి భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి

ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రారంభిస్తున్న టీఎస్‌పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఫణికుమార్

మిర్యాలగూడ, అక్టోబర్ 18 : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి టీఎస్‌పీఆర్‌టీయూ ముందుండి పోరాడుతుందని టీఎస్‌పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డివిఎస్.ఫణికుమార్ అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ట్రైబల్ వెల్ఫేర్, పాత శివాని స్కూల్, వాసవీ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. మిర్యాలగూడ అర్బన్ శాఖ అధ్యక్ష, కార్యదర్శులు రాంరెడ్డి, సైదిరెడ్డి, ధర్మనాయక్, గోపినాయక్, యాదగిరిరెడ్డి, దస్తగిరి, సుదర్శన్‌రెడ్డి, రమణాచారి, నాగలత, సత్తయ్య, హబీబా, శ్రీనివాస్, వినోద, పద్మశ్రీ, శ్రీదేవి, అనిత, జ్యోతి, కృష్ణనాయక్, అంజయ్య పాల్గొన్నారు.

చిట్యాల : పీఆర్‌టీయూ ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆ సంఘం మండల అధ్యక్షుడు కంచరకుంట్ల సుధాకర్‌రెడ్డి శుక్రవారం చిట్యాల, వట్టిమర్తి, వనిపాకల జడ్పీహెచ్ఎస్‌లలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనయ్య, పి.రమేశ్, సంఘం మండల ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బాదం భిక్షపతి, దంతూరి సైదులు, గంపల రవీందర్‌రెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

మాడ్గులపల్లి : మండల కేంద్రంలోని ప్రభుత్వ పాశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమాన్ని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షురాలు వెంకటమ్మ శుక్రవారం ప్రారంభించారు. నన్నూరి నాగిరెడ్డి, అలుగుబెల్లి వేణుగోపాల్‌రెడ్డి, వినోద్‌కుమార్, సునీత, శ్రీనివాస్‌రెడ్డి, లింగారెడ్డి, రమేశ్, శ్రీను, యాదగిరిరెడ్డి, శ్రవణ్, నాగయ్య, ఇస్మాయిల్, మురళి, స్రవంతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలి మృతి

నార్కట్‌పల్లి, అక్టోబర్ 18 : మండలంలోని గోపలాయపల్లి జాతీయ రహదారి 65పై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందగా మరో ఇద్దరు వృద్ధులకు తీవ్ర గాయాలయ్యాయి. కట్టంగూరు మండలానికి చెందిన మిరియాల కౌసల్య(60), అదే గ్రామానికి చెందిన బంధువులైన మోసం రామస్వామి, అన్నపూర్ణ దంపతులతో కలిసి వట్టిమర్తి గ్రామంలోని తమ బంధువు దశదిన కార్యక్రమాలకు ద్విచక్రవాహనంపై బయల్దేరారు. జాతీయ రహదారి 65పై గోపలాయపల్లి వద్ద ఆ ముగ్గురు కలిసి రోడ్డు దాటుతుండగా విజయవాడ నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్తున్న కారు అతి వేగంగా వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ కౌసల్య మృతి చెందింది.

నల్లగొండ శివారులో కారు బోల్తా

నీలగిరి : నల్లగొండ పట్టణ శివారులోని అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం బెంజ్ కారు బోల్తా పడింది. కారు ప్రమాదం జరిగిన వెంటనే అందులోని బెలూన్స్ ఓపెన్ కావడంతో అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. హైదరాబాద్‌కు చెందిన రాజేశ్ తన మరో ఇద్దరు స్నేహితులతో కలిసి దసరా పండుగ తరువాత తమిళనాడులోని కాంచీపురానికి వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా మర్రిగూడ బైపాస్ సమీపంలో మట్టి కుప్పలపై నుంచి వెళ్లడంతో కారు పల్టీలు కొట్టింది. ప్రమాదంతో కారు నుజ్జునుజ్జయ్యింది.

నారెళ్లగూడెంలో వ్యక్తికి గాయాలు

నిడమనూరు, అక్టోబర్ 18 : మండలంలోని నారెళ్లగూడెం మేజర్ కాల్వ సమీపంలో టీవీఎస్ మోపెడ్‌ను తుఫాన్ వాహనం ఢీకొట్టడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలపాలైన సంఘటన శుక్రవారం జరిగింది. పార్వతీపురం గ్రామానికి చెందిన చిలుముల భూమయ్య(60) టీవీఎస్ మోపెడ్ పై నిడమనూరుకు శుక్రవారం ఉదయం పనిమీద వచ్చాడు. పని చూసుకుని తిరిగి మోపెడ్ పై పార్వతీపురం క్రాస్ రోడ్డు వద్ద మళ్లుతుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన తుఫాన్ వాహనం ఢీకొట్టింది. తీవ్ర గాయాలపాలైన భూమయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లగా 108లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురు మోటర్ దొంగల అరెస్టు

నల్లగొండ సిటీ,అక్టోబర్18 : కనగల్ మండలంలో రైతులు తమ వ్యవసాయ పొలాలకు నీటి సరఫరా కోసం కాల్వల్లో మోటార్లు బిగించగా వాటిని ఎత్తుకెళ్లిన ముగ్గురు దొంగలను పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. కనగల్ గ్రామానికి చెందిన పగిడిమర్రి రాంబాబు, కసిరి నగేశ్, మహ్మద్ రఫీ, జలీల్ హైమద్, నక్క శివ, ఎండీ సత్తార్ రైతుల మోటర్లను మహ్మద్ రఫీ ఆటోలో వేసుకొని నల్లగొండలో అమ్మడానికి వెళ్తుండగా కనగల్ ఎక్స్‌రోడ్డు వద్ద తనిఖీలో పట్టుబడ్డారు. పగిడిమర్రి రాంబాబు, కసిరి నగేశ్, ఎండీ రఫీను ఆదుపులోకి తీసుకున్నామని, మరో ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

మిర్యాలగూడ, అక్టోబర్ 18 : మిర్యాలగూడ పట్టణంలో అక్రమంగా తరలిస్తున్న ఐదు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని శాంతినగర్‌లోని చదిరుపల్లి సైదులు అనే కిరాణ వ్యాపారి తన దుకాణం నుంచి పీడీఎస్ బియ్యాన్ని వాహనంలో తరలిచేందుకు ప్రయత్నించగా పట్టుకున్నట్లు టూటౌన్ సీఐ నాగార్జున తెలిపారు.

ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

చందంపేట, అక్టోబర్ 18 : ఇందిరమ్మ కమిటీలను రద్దు చేయాలని కోరుతూ మాజీ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జర్పుల లోక్యనాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఇందిరమ్మ కమిటీలను ఏకపక్షంగా ఏర్పాటు చేశారని ఆరోపించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ బాలవర్ధిరాజు, బీఆర్ఎస్ మండల పార్టీ నాయకులు సైదులు, తరి గోవర్ధన్, హరిలాల్, గోపాల్ ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీడీఓ

శాలిగౌరారం, అక్టోబర్ 18 : మన చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి అన్నారు. మండలంలోని ఊట్కూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభకు ఆమె హాజరయ్యారు. అనంతరం గ్రామంలోని పరిసరాలు, పాఠశాల, వైకుంఠధామం, కంపోస్టు షెడ్డును ఆమె పరిశీలించారు. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఏపీఓ జంగమ్మ, ఈసీ వెంకటాచారి పాల్గొన్నారు.

21 నుంచి డీఈఈ సెట్ సర్టిఫికెట్ల పరిశీలన

రామగిరి, అక్టోబర్ 18 : డీఈఈ సెట్-2024లో ర్యాంకులు సాధించిన అభ్యర్థుల సర్టిఫికెట్ పరిశీలన ఈ నెల 21న నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ కె.నర్సింహ ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ పరిశీలన పూర్తయిన విద్యార్థులు ఈ నెల 23నుంచి 26 వరకు కళాశాలల ఎంపిక వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలని పేర్కొన్నారు. సీట్లు కేటాయింపు ఈ నెల 30న జరుగుతుందని, నవంబర్ 4 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

కేజీబీవీల్లో ఖాళీల భర్తీకి నేడు కౌన్సెలింగ్ : డీఈఓ

రామగిరి, అక్టోబర్ 18 : జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న ప్రత్యేకాధికారులు, పీజీసీఆర్‌టీ, సీఆర్‌టీలు, పీఈటీ పోస్టులకు జనరల్ మెరిట్ జాబితాలో 1:1 లో ఎంపికైన అభ్యర్థులు ఈ నెల 19న హాజరుకావాలని డీఈఓ భిక్షపతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు డీఈఓ కార్యాలయాలో నిర్వహించే కౌన్సెలింగ్‌కు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తోపాటు ఒక సెట్ జీరాక్స్, పాస్ ఫొటోలతో రావాలన్నారు.

ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న వారు సెక్రటరీని సంప్రదించాలి : ఎంపీడీఓ

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్18 : ప్లాట్ల ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తు చేసుకున్న యజమానులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులను సంప్రదించాలని ఎంపీడీఓ శేషగిరి శర్మ తెలిపారు. తన కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ భూమికి సంబంధించిన సేల్ డీడ్, లేఅవుట్ ప్లాన్, ప్రస్తుతం తీసుకొన్న ఈసీ మొదలైన డాక్యుమెంట్లు పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని చెప్పారు. ఆది వారం కూడా గ్రామ పంచాయతీ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

మునుగోడు సీపీఎం మండల కార్యదర్శిగా సాగర్ల మల్లేశ్

మునుగోడు, అక్టోబర్18: మునుగోడు సీపీఎం మండల కార్యదర్శిగా మండల పరిధి కల్వలపల్లి గ్రామానికి చెందిన సాగర్ల మల్లేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం తెలిపారు. గురువారం రాత్రి కల్వలపల్లి గ్రామంలో జరిగిన మండల ఎనిమిదో మహాసభలో మండల కార్యదర్శితోపాటు 14మంది నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

హైమాస్ట్ లైట్లు మంజూరు

మునుగోడు,అక్టోబర్18 : మండల పరిధిలోని సింగారం గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన నియోకజక వర్గ అభివృద్ధి నిధులతో 28హైమాస్ట్ లైట్లు మంజూరు చేసినట్లు గ్రామ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం ఆ గ్రామానికి చెందిన పాలకూరి లక్ష్మమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.24 వేల చెక్కును అందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు పోగుల జానకి ప్రకాశ్, జిల్లా లక్ష్మమ్మ వెంకటేశం, ఉప్పునూతల రమేశ్, నాయకులు కుంభం భూపాల్‌రెడ్డి, జంగం రాములు, వట్టి వెంకట్‌రెడ్డి, కుంభం చెన్నారెడ్డి, సోమగోని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ అధికారులకు నెమలి అప్పగింత

నకిరేకల్, అక్టోబర్ 18 : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలోకి శుక్రవారం ఓ గాయపడిన జాతీయ పక్షి నెమలి వచ్చింది. విషయం తెలుసుకున్న కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. కళాశాలకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది గోపిశెట్టి గిరిబాబుకు నెమలిని అప్పగించారు.

ప్రజలకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలి : డీఎంహెచ్ఓ

చిట్యాల, అక్టోబర్ 18 : స్థానిక పీహెచ్‌సీలో శుక్రవారం డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాసు ఆశ రిజిస్టర్‌ను విడుదల చే